# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-5 5, డిసెంబరు, 2014

తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్మన్‌గా మానకొండూర్ ఎమ్మెల్యే, ప్రముఖ కళాకారుడు ఏర్పుల (రసమయి) బాలకిషన్‌ను ప్రభుత్వం నియమించింది. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు శుక్రవారం ఉత్తర్వులపై సంతకం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన కళాకారులు తెలంగాణ పునర్నిర్మాణంలోకూడా ముఖ్య పాత్ర వహించాలని కోరారు. జూబ్లిహిల్స్‌లోని సాంస్కృతిక శాఖ భవనాన్ని తెలంగాణ సాంస్కృతిక సారథి కార్యక్రమాల నిర్వహణకు వినియోగించాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. చెరువుల పునరుద్ధరణ, హరితహారం, వాటర్ గ్రిడ్ తదితర కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా విస్తృతంగా ప్రచారం చేయాలని ముఖ్యమంత్రి కోరారు. సాంఘీక దురాచారాలు, మూఢనమ్మకాలపై కూడా ప్రచార యుద్ధం సాగించాలన్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 500 కళాబృందాలు విస్తృతంగా పర్యటించాలన్నారు. కళా ప్రదర్శనలకు అనువైన శిక్షణనివ్వడానికి, వర్క్‌షాపులు నిర్వహించడానికి సాంస్కృతిక సారథి సమన్వయ బాధ్యతలు నిర్వహించాలన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం